## క్లుప్తంగా

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ విభాగ కమిటీ నియామకం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగ కమిటీలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పలువురిని నియమించారు. పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగ కమిటీ కార్యదర్శులుగా కామళ్ల కోటేశ్వరరావు(విజయవాడ వెస్ట్), దర్శనాల వెంకట రమణ(జగ్గయ్యపేట), కోట దాసు (తిరువూరు), తానంకి రాంబాబు(తిరువూరు) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

### నేటి నుంచి మూడు రోజులు రైతుబజార్‌కు సెలవు

భవానీపురం(విజయవాడపశ్చిమ): భవానీపురం రైతుబజార్‌లో రంగులు వేయటం, ఆర్‌ఓఆర్ ప్లాంట్ ఏర్పాటు, మరమ్మతుల నిమిత్తం మూడు రోజులపాటు(బుధ, గురు, శుక్రవారాలు) సెలవు ప్రకటించినట్లు ఎస్టేట్ ఆఫీసర్ బాలాజీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం యథావిధిగా రైతుబజార్‌లో విక్రయాలు జరుగుతాయని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

### 18న నీతిఅయోగ్ సభ్యుడు అరవింద్ విర్మానీతో ముఖాముఖి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): గాంధీనగర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నీతి అయోగ్ గౌరవ సభ్యుడు డాక్టర్ అరవింద్ విర్మానీతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు గద్దం బాల వెంకట రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ విర్మానీ బిజినెస్, ఎక్స్‌పోర్ట్, అంతర్జాతీయ వ్యాపారం, మాన్యుఫాక్చరింగ్, అర్బన్ అండ్ రీజనల్ డెవలప్‌మెంట్ తదితర అంశాలపై ప్రసంగిస్తారన్నారు. వ్యాపార వాణిజ్య వర్గాలు, పారిశ్రామికవేత్తలు ముఖాముఖిలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని రవికుమార్ కోరారు.

### చర్లపల్లి - తిరుపతి ప్రత్యేక రైలు పొడిగింపు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వారంలో రెండు రోజులు చర్లపల్లి - తిరుపతి మధ్య నడిచే ప్రత్యేక రైళ్లను 2026 మార్చి వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. చర్లపల్లి – తిరుపతి(07017) ఆగస్టు 31 నుంచి వచ్చే ఏడాది మార్చి 29 వరకు ప్రతి ఆదివారం, తిరుపతి - చర్లపల్లి ప్రత్యేక రైలు (07018) సెప్టెంబర్ 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 30 వరకు ప్రతి సోమవారం నడుస్తోంది. అదే విధంగా చర్లపల్లి - తిరుపతి(07251) సెప్టెంబర్ 3 నుంచి వచ్చే ఏడాది మార్చి 25 వరకు ప్రతి బుధవారం, తిరుపతి - చర్లపల్లి(07252) సెప్టెంబర్ 4 నుంచి వచ్చే ఏడాది మార్చి 26 వరకు ప్రతి గురువారం నడపనున్నారు.

### బీసీ మహాసభను జయప్రదం చేయండి



భవానీపురం(విజయవాడపశ్చిమ): జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీ గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న జాతీయ బీసీ మహాసభను జయప్రదం చేయాలని ఆసంఘం ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుద్దా దివాకర్ కోరారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుద్దా దివాకర్ మాట్లాడుతూ చట్ట సభలు, విద్య, ఉద్యోగ రంగాలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కమిషన్ సిఫారసులను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వంటి డిమాండ్ల సాధన కోసం జరిగే మహాసభకు బీసీలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు శీరం నాగమల్లేశ్వరరావు, జిల్లా యూత్ అధ్యక్షులు దాసరి రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు బత్తుల గీత, వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ మల్లికార్జునరావు, విజయవాడ నియోజకవర్గ అధ్యక్షులు దార్న చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### బుడమేరు కాలువను ఆధునికీకరణ చేయాలి

ఆటోనగర్(విజయవాడతూర్పు): బుడమేరు ముంపు సమస్య నుంచి విజయవాడ నగరాన్ని కాపాడాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కె.బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. బుడమేరు ప్రారంభమైన ప్రాంతం నుంచి రిజర్వాయర్, చెక్‌డ్యాంను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రోడ్లపై యథేచ్ఛగా ఆక్రమణలు

- అడుగడుగునా బడ్డీ కొట్లు, వాహనాల అడ్డగోలు పార్కింగ్
- కుంచించుకుపోతున్న రహదారులు
- ట్రాఫిక్ జామ్‌తో ప్రజల అవస్థలు
- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు



రోడ్డును ఆక్రమించిన చిరు వ్యాపారులు

పూర్ణానందంపేట(విజయవాడపశ్చిమ): కేదారేశ్వరపేటలోని సీకే రెడ్డి రోడ్డు ఆక్రమణలతో రోజురోజుకు కుంచించుకుపోతోంది. ముఖ్యంగా 34వ డివిజన్‌లోని ప్రభాస్ కాలేజీ నుంచి మీసాల రాజారావు బ్రిడ్జి వరకు ఉన్న సీకే రెడ్డి రోడ్డు ఆక్రమణలతో పూర్తిగా నిండిపోయింది. అడుగడుగునా బడ్డీకొట్లు వెలిశాయి. ఆపై రైతు బజార్‌కు వచ్చే ప్రజలు తమ వాహనాలను అడ్డదిడ్డంగా నిలిపివేస్తున్నారు. దీంతో 40 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డు కాస్తా 10 అడుగులకు చిక్కిపోయింది. ఆక్రమణల కారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ రోడ్డు ఉదయం, సాయంత్రం నిత్యం రద్దీగా ఉంటుంది. ఆ సమయంలో ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ పనులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అడుగడుగునా బడ్డీకొట్లు, తోపుడు బండ్లు...**

అధికార పార్టీకి చెందిన స్థానిక చోటామోటా నాయకుల అండదండలతో కొందరు చిరు వ్యాపారులు రోడ్డును రెండు వైపులా ఆక్రమించుకుని తోపుడు బండ్లు, బడ్డీకొట్లు ఏర్పాటు చేసుకున్నారు. పదుల సంఖ్యలో ఏర్పాటు చేసిన బడ్డీకొట్లు, తోపుడు బండ్ల వద్దకు వచ్చే కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపైనే నిలుపుతున్నారు. ఫలితంగా ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

**రైతు బజార్‌కు దారేది...**

కేదారేశ్వరపేట రైతు బజార్ ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనుగోలుదారులతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఆక్రమణల కారణంగా రైతు బజారు లోపలికి వెళ్లేందుకు దారి ఉండటం లేదు. రైతు బజార్ వద్ద వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని సైతం హాకర్లు ఆక్రమించి తోపుడు బండ్లు నిలుపుతున్నారు.దీంతో రైతు బజార్‌కు వచ్చే వారు తమ వాహనాలను రోడ్డుపైనే నిలపాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. రైతు బజార్ చుట్టు పక్కల ప్రాంతాలనే కాకుండా లోపలికి వెళ్లే ద్వారాలను కూడా ఆక్రమిస్తున్నారు. ఫలితంగా రైతు బజారుకు వచ్చే కొనుగోలుదారులు లోపలికి వెళ్లేందుకు, కూరగాయలు కొని బయటకు వచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



రోడ్లపైనే చెక్క పెట్టెలు తయారు చేస్తున్న వ్యాపారులు

**పట్టించుకోని అధికారులు...**

ఆక్రమణలతో రైతు బజార్ వద్ద నిత్యం ఉదయం, సాయంత్రం సమయాల్లో గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నెలకుంటున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. రైతు బజార్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సైతం ఆక్రమణలు, వాహనాల అడ్డగోలు పార్కింగ్‌లపై చర్యలు తీసుకోడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న డీఈవో యూవీ సుబ్బారావు

పటమట(విజయవాడతూర్పు): ప్రధానోపాధ్యాయులు అందరూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పాఠశాల నిర్వహణ, గుణాత్మక బోధనపై మరింత అవగాహన పెంచుకోవాలని ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. సమగ్ర శిక్షణ సంస్థ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో పటమటలోని స్టెల్లా కళాశాలల్లో గెజిటెడ్ హెచ్‌ఎంలు, యూపీ హెచ్‌ఎంలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లాస్థాయి స్కూల్ లీడర్‌షిప్ ట్రెనింగ్ జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ లక్ష్యాన్ని సాధించాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమన్వయంగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షణ ఎన్టీఆర్ జిల్లా ఏఎంవో ఎస్.అశోక్, ఏఏఎంవో సీహెచ్ శిరీషారాణి, కోర్సు ఇన్‌చార్జి, సెంట్రల్ ఎంఈవో ఆర్.విజయరావు, జిల్లాలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల రూపశిల్పి కేఎల్ రావు చిరస్మరణీయుడు



కేఎల్ రావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): మూడు పర్యాయాలు విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా, 10 ఏళ్ల పాటు కేంద్ర నీటిపారుదల, విద్యుత్ శాఖ మంత్రిగా పని చేసి అనేక భారీ ఆనకట్టల రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డాక్టర్ కానూరు లక్ష్మణరావు(కేఎల్ రావు) చిరస్మరణీయుడని పలువురు పేర్కొన్నారు. గంగా, కావేరి నదులను అనుసంధానం చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన మహనీయుడు కేఎల్ రావు అన్నారు. కేఎల్ రావు జయంతిని చిట్టినగర్ 47వ డివిజన్‌లో ఆయన విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత కేఎల్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఇంజినీర్ ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందినవారు కావడం మనకు గర్వకారణమని కొనియాడారు. విజయవాడ చిట్టినగర్ ప్రాంతంలో కొండను తవ్వి సొరంగ మార్గాన్ని ఏర్పాటు చేసి రెండు ప్రాంతాల ప్రజలకు మేలు చేసిన ఘనత కేఎల్ రావుకు దక్కుతుందన్నారు. విగ్రహ కమిటీ సభ్యులు వరకాల జోషి, దేరంగుల వెంకట రమణ, నన్నం దుర్గ, కడిమెళ్ల కాశేశ్వరరాజు, దిద్దుకూరి శివ, కుంభా నాగేశ్వరరావు, స్థానిక నాయకులు మజ్జి శ్రీనివాసరావు, అయితా కృష్ణకిషోర్, వానపల్లి రవీంద్ర, పిళ్లా సూరిబాబు, గాలి దుర్గ ప్రసాద్, దాసిన అప్పలస్వామి, గాలి గురుప్రసాద్, మేదర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోసాలతో కూటమి ప్రభుత్వ పాలన



పెన్షన్ మంజూరు పత్రాలను చూపిస్తున్న సత్యబాబు, నాయకులు

వించిపేట(విజయవాడపశ్చిమ): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను పెద్ద ఎత్తున మోసం చేస్తోందని సీపీఎం కార్పొరేటర్, పశ్చిమ నగర కార్యదర్శి సత్యబాబు ఆరోపించారు. కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త పెన్షలు ఇవ్వకుండా స్పౌస్ పెన్షన్ కేటగిరిలో కుటుంబంలో భార్య కాని, భర్త కాని ఒకరు చనిపోతే మిగిలిన ఒక్కరికి పెన్షన్ ఇస్తామని, అందుకు రూ.72 కోట్లు నిధులు మంజూరు చేశామని, అందులో నగరంలో 645 పేర్లు విడుదల చేశారు. కానీ నెలలు గడుస్తున్నా ఒక్కరికీ కూడా ఇవ్వలేదని, దీనిపై బాధితులు గ్రీవెన్స్‌లో అధికారులను కోరగా ప్రభుత్వం నుంచి తమకు అదేశాలు రాలేదని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ప్రభుత్వం అర్హత ఉన్న దివ్యాంగులు, వృద్ధులు తదితర లక్ష పింఛన్ల తొలగింపునకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

**ఆందోళనలను ఉధృతం చేస్తాం..**

గతంలోని అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి కుటుంబంలో ఎంతమంది పిల్లల్లు ఉంటే అంత మందికి ఇస్తామని ప్రకటించి పెద్ద మోసానికి పాల్పడిందని దుయ్యబట్టారు. గ్యాస్ లబ్ధిదారులకు మొదటి విడతలో కొంత మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సూరిబాబు, పెన్షన్ సాధన కమిటీ సభ్యులు బి.రాజశ్రీ, శ్యామలదేవి, లక్ష్మీ, ఐద్వా నాయకురాలు దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికుల అరెస్ట్

- సమస్యల పరిష్కారం కోరుతూ చలో విజయవాడ పిలుపు
- రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన మున్సిపల్ కార్మికులు



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలను కోత లేకుండా అందివ్వాలని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు సరెండర్ లీవుల ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ ప్రభుత్వం చెల్లించాలని యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. చలో విజయవాడలో భాగంగా విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. అధికారులకు వినతిపత్రం అందించేందుకు ధర్నా చౌక్ నుంచి బయలు దేరిన మున్సిపల్ కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు. వాహనాల్లో బలవంతంగా ఎక్కించి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటీయూసీ రాష్ట్ర డెప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రాజేష్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు కళ్యాణి అప్పలరాజు, ముబారక్, ఇంద్రాణి, చలపతి నాయుడు తదితరులను అరెస్ట్ చేసి సత్యనారాయణపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండించారు. ఏడాది కాలంగా మునిసిపల్ కార్మికులు తమ సమస్యలు మొరపెట్టుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరిస్తామంటూ ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. విద్యార్థుల చదువుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చే వీలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ కార్మికుల కుటుంబాలలో ఉన్న వారంతా సంక్షేమ పథకాలను కోల్పోయి అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. చలో విజయవాడ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, డెప్యూటీ జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఆసుల రంగనాయకులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె.మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కోట మాల్యాద్రి, కోశాధికారి తాడికొండ వాసు, చలం, నాసర్ వలి, దుర్గమ్మ, అంకయ్య, ఇంద్రాణి, నగర కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షుడు చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చౌక్ వద యూనియన్ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

## నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు

**జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ పూర్ణిమ**



మాట్లాడుతున్న పూర్ణిమ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా అపారమైన ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవచ్చునని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ అన్నారు. ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవం సందర్భంగా స్థానిక రావిచెట్టు సెంటర్‌లో ఉన్న జనశిక్షణ సంస్థాన్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యాలు ఉంటాయని, శిక్షణ తీసుకుని ఆ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్కిల్స్ హబ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయన్నారు. జనశిక్షణ సంస్థాన్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ పి.వరలక్ష్మి మాట్లాడుతూ వృత్తి విద్యాకోర్సులను నేర్చుకున్న యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల పేరుతో బ్యాంకుల నుంచి సబ్సిడీతో రుణాలను మంజూరు చేస్తున్నాయన్నారు. యువత వాటిని సద్వినియోగం చేసుకుని వారు ఉపాధి పొందటమే కాకుండా మరికొంత మందికి ఉపాధి చూపించవచ్చునని అన్నారు. శిక్షణార్థులు, సంస్థ సిబ్బంది సదస్సులో పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి కార్యాలయం వద్ద రేపు ధర్నా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఏ, పీడీఎస్ఓ, పీడీఎస్‌యూ సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉన్నత విద్యా మండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్నకుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయికుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంకా డిగ్రీ కళాశాలల మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ మొదలు కాలేదన్నారు. దీనివలన ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ చేరాలనుకునే విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం లేటుగా ప్రారంభం కావడం వలన విద్యా సంవత్సరం మొత్తం ఆలస్యంగా నడుస్తుందన్నారు. వెంటనే డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించాలని, ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, నాయకులు కుమార్, స్వామి, పలు విద్యార్థి సంఘాల నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు ఆషాఢం సారె



అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

పటమట(విజయవాడతూర్పు): పటమట దర్శిపేటలో ఉన్న రాజరాజేశ్వరి, లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నుంచి ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గామల్లేశ్వర ఆలయంలో కనకదుర్గమ్మకు మంగళవారం ఆషాఢం సారెను అందించారు. ఆషాఢమాసం పంచమి సందర్భంగా పటమట దర్శిపేటకు చెందిన 108 మంది ముత్తయిదువులు పసుపు, కుంకుమ, చీర, సారె, గాజులు, పూలు, పండ్లు, స్వీట్లు, పొంగళ్లతో పటమట పురవీధుల్లో మేళతాళాలతో కోలాహలంగా పాదయాత్రతో దుర్గగుడికి చేరుకుని అమ్మవారికి సారెను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆవుల నర్సయ్య, ప్రధానకార్యదర్శి పొత్తంశెట్టి నాగేశ్వరరావు, కోశాధికారి యామా శివన్నారాయణ, ఆకుల వీరయ్య, గోగినేని రాజేంద్రప్రసాద్ దంపతులు, జగన్, రాజరాజేశ్వరి మహిళామండలి సభ్యులు సుజాత, పద్మ విజయ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 37 మందికి జరిమానా

లబ్బీపేట(విజయవాడతూర్పు): మద్యం తాగి వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 37 మందికి కోర్టు జరిమానాలు విధించింది. నగరంలోని ఐదో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 37 మందిని గుర్తించి వారిని మంగళవారం ఆరవ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి లెనిన్‌బాబు వారికి జరిమానాలు విధించారు. 12 మందికి ఒక్కొక్కరికీ రూ.15 వేలు చొప్పున మిగిలిన 25 మందికి ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున జరిమానాలు విధించారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT GODAVARIKHANI**

O.S.NO. 48 OF 2022

BETWEEN:

Mareedu Murali Krishna ...Petitioner/Plaintiff

And

Chodagam Sathyam @ Satyanarayana (died), his legal heirs:
Chodagam Udya & others ...Respondents/Defendants.

**SUMMONS THROUGH PUBLICATION**

To.

D1) Chodagam Sathyam @ Satyanarayana (died), his legal heirs:
D2) Chodagam Udya W/o Late Chodagam Sathyam @ Satyanarayana, Age: 60 yrs, Occ: House hold,
D3) Chodagam Harikrishna, S/o Late Chodagam Sathyam @ Satyanarayana, Age: 35 yrs, Occ: Software,
D4) Chodagam Durga Prasad, S/o Late Chodagam Sathyam @ Satyanarayana, Age: 30 yrs, Occ: Pvt. Employee,
D5) Chodagam Yashwini, D/o Late Chodagam Sathyam @ Satyanarayana, Age: 32 yrs, Occ: House wife,

All are R/o H.No. 12-14-39, Near Gandhi Hills, Water Tank, Dalaivari Street, Vijayawada, Krishna District, AP.

That the above named Petitioner/Plaintiff have filed suit for recovery of money against the respondent/defendant No.1 basing on the pronote executed by him, but during the pendency of the suit the above said respondent/defendant No.1 (Chodagam Sathyam @ Satyanarayana) died, meanwhile the petitioner/plaintiff have filed a petition before the Hon'ble Senior Civil Judge Court, Godavarikhani under order 22 Rule 4 & 5 of C.P.C. to bring the Respondnet/Defendant No.2 to 5 as legal representatives of late Chodagam Sathyam @ Satyanarayana on record in the above suit. If you the respondents/defendants No.2 to 5 or any other persons are having any interest in the above said matter make your appearance and claim your right in person or through Advocate on 17-07-2025 at 10.30 A.M. before the Hon'ble Senior Civil Judge, Godavarikhani, Peddapalli District, Telangana, otherwise the case will be decided as per Law.

// By order of the Court //

**D. GOPAL REDDY,** Advocate,
Godavarikhani Town, Peddapalli District,
Telangana State. ✆ 98490 59195.

## స్టార్టప్‌లపై అవగాహన పెరగాలి



ఇండస్ట్రియల్ టూర్‌కు వెళ్తున్న విద్యార్థులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): స్టార్టప్‌లపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ అన్నారు. ఆ కళాశాల కంప్యూటర్స్ దాని అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో నగరంలోని వివిధ స్టార్టప్ కంపెనీలను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరవణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించి మారుతున్న పరిస్థితులు, వస్తున్న మార్పులు, నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించాలన్నారు. అదే క్రమంలో నూతన పరిశ్రమల స్థాపనపైనా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా స్టార్టప్‌లపై అవగాహన పెంచుకోవాలని, ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. కంపెనీలను సందర్శించి వాటి విజయాలను, అనుభవాలను తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ టి.నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## సున్నిత హాస్యానికి చిరునామా కోట



కోట సంస్మరణ సభలో సాహితీ సంస్థల ప్రతినిధులు

విజయవాడ కల్చరల్: సున్నిత హాస్యానికి చిరునామా కోట శ్రీనివాసరావు అని శ్రీ కళాభారతి వ్యవస్థాపకుడు శింగంశెట్టి చంద్రశేఖర్ అన్నారు. సాంస్కృతిక కళా సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో సినీ నటుడు కోట శ్రీనివాసరావు సంస్మరణ సభను నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయన నటించిన ప్రతిఘటన, అహ నా పెళ్లంట తదితర సినిమాలు చిరస్థాయిగా నిలచిపోతాయన్నారు. కామ్రేడ్ జీఆర్‌కే పోలవరపు సాహితీ సమితి వ్యవస్థాపకుడు గోళ్ళ నారాయణరావు, వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులు చింతకాయల చిట్టిబాబు, కె.డేవిడ్‌రాజు, పరుచూరి విజయలక్ష్మి, బోడి ఆంజనేయరాజు, బి.వీరభద్రరావు కోట నటనా వైదుష్యాన్ని కొనియాడారు. తొలుత కోట శ్రీనివాసరావుతో పాటు నటి బి.సరోజకు మృతికి నివాళులర్పించారు.